క్లుప్తంగా

బాలుడు వైద్యానికి ఆర్థిక సాయం

టెక్కలి: కోటబొమ్మాళి మండలం విశ్వనాథపురం గ్రామానికి చెందిన చిగురువలస సింహాచలం, అనురాధ దంపతుల కుమారుడు రంజిత్ తలసేమియా వ్యాధితో బాధ పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కోటబొమ్మాళి నాయీబ్రాహ్మణ సేవా సంఘం తరఫున రూ. ఐదు వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని బాధిత కుటుంబానికి మంగళవారం అందజేశారు. జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కె.వెంకట్రావు, ఎన్.నాగరాజు, సీహెచ్ కనకరాజు, అప్పలస్వామి, వీరాస్వామి, హరీష్, మోహన్‌రావు, శంకర్, రామదాసు, అప్పారావు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం


మడియా రామకృష్ణ

మందస: రాజంపేట పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని వైఎస్సార్ సీపీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మడియ రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఎంపీ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులే లక్ష్యంగా అక్రమ అరెస్టులకు పాల్పడుతోందన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితమంతా కుట్రలతో కూడుకున్నదేనన్నారు. 2014–2019లో చంద్రబాబు హయాంలోనే మద్యం కుంభకోణం చోటుచేసుకుందని ఆరోపించారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం బెల్టు దుకాణాలు గ్రామాల్లో విచ్చలవిడిగా వెలుస్తున్నాయన్నారు.

ప్రోటోకాల్‌కు తిలోదకాలు!


సర్పంచ్, ఎంపీటీసీ పేర్లు లేకుండా బోర్డును సిద్ధం చేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస మండలం బొడ్డపాడు పంచాయతీ మామిడిపల్లి గ్రామంలో ఎంపీ ల్యాడ్స్ నిధులతో సామాజిక భవనాన్ని నిర్మించారు. త్వరలో దీన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే దీని కోసం సిద్ధం చేస్తున్న బోర్డు ఏర్పాటు విషయంలో మాత్రం అధికారులు ప్రోటోకాల్‌కు తిలోదకాలిచ్చారు. దీనికిపై శ్రీకాకుళం ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్లను రాయించినప్పటికీ స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు పేర్లను మాత్రం లేవు. మరో విషయం ఏమిటంటే టీడీపీ నాయకుడు పేరు కాంట్రాక్టర్ నెపంతో రాయించారు. దీన్ని గమనించిన స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల పేర్లు లేకుండా శిలాఫలకం ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కచ్చితంగా స్థానిక ప్రజాప్రతినిధుల పేర్లు రాయాలని డిమాండ్ చేస్తున్నారు.

టెక్కలిపట్నంలో ఉచిత వైద్యశిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

పలాస: టెక్కలిపట్నం గ్రామ సచివాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. రాగోలులోని జెమ్స్ ఆస్పత్రి వైద్య బృందం 110 మంది రోగులకు ఈసీజీ, సుగర్, బీపీ తదితర రక్త పరీక్షలు చేసి. అవసరమైన వారికి మందులు సరఫరా చేశారు. వైద్యులు ఏపీఎస్ హర్ష చక్రవర్తి, యు.రమ్యశ్రీ, నేత్ర వైద్యనిపుణులు వై.అప్పలకొండ రోగులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కాశీబుగ్గ సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

విధుల్లోకి సచివాలయ ఉద్యోగులు


సచివాలయ సిబ్బంది రిపోర్టు పరిశీలిస్తున్న ఎంపీడీవో తిరుమలరావు

కంచిలి: ఇటీవల జరిగిన బదిలీల ప్రక్రియలో మండలంలోని వివిధ సచివాలయాల నుంచి బదిలీపై ఇక్కడి ఉద్యోగులు వేరే ప్రాంతాలకు వెళ్లారు. వారి స్థానాల్లో వేరే మండలాల నుంచి ఇక్కడకు వచ్చిన సిబ్బంది విధుల్లో చేరే ప్రక్రియ మంగళవారం జరిగింది. ఇందులో భాగంగా ఆయా ఉద్యోగులంతా ఎంపీడీవో వి.తిరుమలరావు వద్దకు వచ్చి రిపోర్టు చేసి వారికి కేటాయించిన సచివాలయాల్లో విధుల్లో చేరారు. అదేవిధంగా మండలం నుంచి వేరే ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉద్యోగులను రిలీవ్ చేశారు.

చంద్రబాబు మోసకారి

ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ‘బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ’కార్యక్రమంలో భాగంగా మంగళవారం పలు గ్రామాల్లో నాయకులు పర్యటించి కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించడంతోపాటు గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని తెలియజేశారు. అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పేరుతో 143 హామీలిచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ పనితీరును గమనించాలని కోరారు. చంద్రబాబు హామీలతో కూడిన క్యూఆర్‌కోడ్ కరపత్రాను పంపిణీ చేశారు.


సంతబొమ్మాళి: చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తున్న పార్టీ శ్రేణులు


టెక్కలి: కోటబొమ్మాళి మండలం కురుడు పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, నాయకులు


టెక్కలి: పాతనౌపడ గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

టెక్కలి: పాతనౌపడ, పెద్దరోకళ్లపల్లి, తలగాం, తేలినీలాపురం పంచాయతీల్లో బాబూ ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాలను నిర్వహించారు. గత వైఎస్సార్‌సీపీ పాలనలో గ్రామాలకు అందజేసిన సంక్షేమం, అభివృద్ధిని గుర్తు చేశారు. అలాగే కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేస్తున్న దగాపై ప్రజలకు చైతన్యం కల్పించారు. హామీలు అమలు చేయలేని కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హనుమంతు వెంకటేశ్వర్రావు, జిల్లా అధికార ప్రతినిధి సత్తారు సత్యం, వైస్ ఎంపీపీ పి.రమేష్, నాయకులు ఎం.గణపతిరావు, పి.అప్పలరెడ్డి, డి.లోకేశ్వర్‌రెడ్డి, జి. యోగేశ్వర్‌రెడ్డి, ఆర్.మురళీరెడ్డి, కె.అజయ్, డి.కూర్మారావు, ఆర్.జయమోహన్, బి.రాజేష్ పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించిన చంద్రబాబు ప్రభుత్వాన్ని సాగనంపాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలకు కోరారు. మలగాం, లక్కీవలస, కొల్లిపాడు పంచాయతీల్లో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీపై ప్రచారాన్ని నిర్వహించారు. మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. మత్స్యకార భృతిని కొందరికే మాత్రమే అందించి మిగిలిన వారికి మొండిచేయి చూపారని అన్నారు. సబ్సిడీపై మత్స్యకారులకు బోట్లు, వలలు ఇస్తామని చెప్పి ఇంతరవకు ఇవ్వక పోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో మత్స్యకారులకు అనుకున్న సమయానికి పథకాలు ఇళ్ల వద్దకే వచ్చాయని గుర్తు చేశారు. ప్రభుత్వ దౌర్జన్యాలను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వారు తరఫున పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ శ్రీరంగం వీరాస్వామి, సూరాడ వెంకటేష్, సవరయ్య, ఎంపీటీసీ సభ్యులు చింతల రాజులు, కొండయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బి.మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మేరుగు అప్పారావు, ఎన్ని మన్మథరావు, నక్క భీమారావు, సురాడ రాజారావు, గారయ్య, అంగ మల్లేష్, డొక్కారి నీలకంఠం, బి.సీతారాం పాల్గొన్నారు.

నందిగాం: ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి యర్ర చక్రవర్తి అన్నారు. హర్షబడ పంచాయతీ పరిధిలోని సవరలింగుపురం, మలియా లింగుపురం, పెద్దగురువూరు, చిన్ని గురువూరు, సవర రామక్రిష్ణాపురం, హర్షబడ, సుభద్రాపురం గ్రామాల్లో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించారు. అలాగే పథకాలు ఇవ్వని కారణంగా ప్రతి కుటుంబం నష్టపోయిన మొత్తాన్ని తెలియజేశారు. గ్రామాల్లో అన్ని పార్టీల వారికి జగనన్న పథకాలు అందిస్తే, కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, అడిగిన వారికి పోలీసులతో బెదిరిస్తున్నారన్నారు. బాబు ఇచ్చిన హామీల వలన మహిళలు, నిరుద్యోగులు, రైతులు, మోసపోయారని, గ్రామాల్లోకి టీడీపీ నాయకులు వస్తే బాబు చేసిన మోసంపై నిలదీయాలని సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, చిన్ని జోగారావుయాదవ్, జడ్యాడ జయరాం, బొడ్డాటి తిరుపతిరావు, పోలాకి మోహనరావు, తమిరె రాజు, రేగల కూర్మారావు, తమిరె దేవేంద్రరావు, నందిగాం శ్యామసుందరరావు, ప్రేమ్‌కుమారి, బార్నాన బాబూరావు, బాలక్రిష్ణ, లవునిపల్లి ధనరాజ్, నందిగాం మహేష్, కణితి నారాయణమూర్తి, అంబోడి విష్ణు, అక్కుడ లోకనాథం, పాము అచ్చయ్య, పాము శ్రీరాములు, అంబోడి సురేష్ పాల్గొన్నారు.

కంచిలి: చంద్రబాబు నాయుడు 15 నెలల పాలనంతా మోసపూరితమేనని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి ఆరోపించారు. చిన్నకొజ్జిరియా పంచాయతీ పరిధి చంద్రపుట్టుగ గ్రామంలో ‘బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ’ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలతో సమావేశమై కూటమి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేయడంతోపాటు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చెప్పింది చెప్పినట్టుగా పథకాలన్నీ అమలు చేసిన సంగతి గుర్తు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, స్థానిక సర్పంచ్ గొనప సీతారాం, పార్టీ నేతలు దుర్గాసి ధర్మారావు, కొణపల సురేష్, బెందాళం శోభన్‌బాబు ఉన్నారు.

సోంపేట: పాలవలస గ్రామ పంచాయతీలో నియోజకవర్గ సమన్వయకర్త, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు తదితరులు ‘బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ’కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాల కరపత్రాలు పంపిణీ చేశారు. జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్ హేమలత, ఎంపీటీసీ సభ్యురాలు దుమ్ము రూపావతి, పార్టీ నాయకులు కోట్నీ శ్రీనివాసరావు, దుమ్ము డిల్లీరావు, మర్ల శంకరరావు, అన్నెపు నారాయణ, బొంగి ఈశ్వరరావు, రాజు, అప్పారావు, పైల కామోజి, షణ్ముఖరావు పాల్గొన్నారు.

కంచిలి: చంద్రబాబు మోసాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. పెద్దకొజ్జిరియా గ్రామంలో ‘బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ’పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, కొణపల సురేష్, గణప సింహాచలం పాల్గొన్నారు.

మోసాలమయం

ఇచ్ఛాపురం: కూటమి ప్రభుత్వ పాలనంతా ప్రజలను మభ్యపెడుతూ, మోసాలమయంగా తయారైందని జిల్లాపరిషత్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మున్సిపాలిటీ పరిధి పురుషోత్తపురంలో ‘బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ’ కార్యక్రమంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయకుండా ప్రజలను ఎలా మోసం చేస్తుందో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తెలియజేసే క్యూఆర్ కోడ్‌ని ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, క్రిస్టియన్ మైనారిటీ సెల్ కార్యదర్శి ప్రత్తి అన్వేష్, వార్డు కౌన్సిలర్లు ప్రేమ్‌కుమార్, చాట్ల పుష్ప, చాట్ల తిరుపతి, కాళ్ల సత్యం, కాళ్ల మదన్, దక్కత లోకనాథం, నీలాపు డిల్లి, ఎండీ షఫీ, రామ్మూర్తి ఉన్నారు.


ఇచ్ఛాపురం: క్యూఆర్ కోడ్‌ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు


నందిగాం: సవరలింగుపురంలో బాబు మోసాలను గిరిజన మహిళలకు వివరిస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి


కంచిలి: చంద్రపుట్టుగ గ్రామస్తులతో సమావేశమైన పార్టీ నాయకులు


సోంపేట: పాలవలసలో గ్రామస్తులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ విజయ


కంచిలి: పెద్దకొజ్జిరియాలో ప్రజలకు క్యూఆర్ కోడ్ పత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

ప్రకృతి వ్యవసాయంతో భూసారం మెరుగు


ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పలాస: ప్రకృతి వ్యవసాయం చేసి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు పూజారి సత్యన్నారాయణ చెప్పారు. మోదుగులపుట్టి గ్రామంలో అవుగాన తిరుపతిరావు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ సహజవనరుల కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంలో తయారీ చేసిన ద్రవజీవనామృతం, నేమాస్త్రం, అగ్నాస్త్రం, బ్రహ్మాస్త్రం, దశపతి ద్రావణం, తూటికాడ కషాయాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో అతితక్కువ ధరలకు లభించే ద్రావణాలను, కషాయాలను రైతులంతా ఉపయోగించుకొని పంటల్లో వచ్చే తెగుళ్లు, పురుగులను నివారించుకోవాలని చెప్పారు. వరి వెదలో కలుపు నివారణ కోసం రసాయనాలను వాడకూడదన్నారు. కలుపును ఏవిధంగా తొలగించుకోవాలో సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూర్యనారాయణ, ఎన్.నాగరాజు, నియోజకవర్గం రైతు సంఘం నాయకుడు అవుగాన షణ్ముఖరావు, పాపారావు, కూర్మారావు, వెంకటలక్ష్మి, తిరుపతిరావు ఉన్నారు.

వరి నారుమడులు పరిశీలన


వరి నారుమడిని పరిశీలిస్తున్న అధికారులు

సోంపేట: వరి నారుమడులను రైతులు సంరక్షించుకోవాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు టి.భవాని శంకర్రావు, వ్యవసాయాధికారి బి.నర్సింహామూర్తి అన్నారు. పాలవలస గ్రామంలో ఎండిపోతున్న వరి నారుమడులను మంగళవారం పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు అందజేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈలోగా వరి నారు మడులను నీటి తడుపులతో సంరక్షించుకోవాలన్నారు. నైట్రేట్ లేదా యూరియా ఐదు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఇలా చేయడం వలన వరి నారు వాడడం తగ్గుతుందన్నారు. వ్యవసాయ సహాయకులు ప్రదీప్, గ్రామస్తులు శంకరరావు, కృష్ణారావు, మోహనరావు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువులతో ప్రయోజనం


కుత్తుంలో మాట్లాడుతున్న సురేష్

కంచిలి: పచ్చిరొట్ట ఎరువుల వినియోగం వలన కలిగే లాభాలు ఎన్నో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కె.సురేష్ అన్నారు. కుత్తుం, ఎక్కల గ్రామాల పరిధిలో పొలం పిలుస్తోంది గ్రామసభలను మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఇందులో పచ్చిరొట్ట వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియా వినియోగం 25 శాతం వరకు తగ్గుతుందని, నానో యూరియా వినియోగం కోసం రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. బ్యాంక్‌లో పంట రుణం పొందనటువంటి రైతులందరూ వరి పంటకు సంబంధించి ఆగస్టు 15వ తేదీ లోపల పంటల బీమా చేయించుకోవడానికిగాను ఎకరానికి 160 రూపాయలు చొప్పున ప్రీమియం చెల్లించినట్లయితే దిగుబడి ఆధారంగా బీమా అనేది 40 వేల రూపాయలు వరకు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. అర్హత గల రైతులు కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ఈ పంటలో నమోదైన తర్వాత పంట నమోదు పత్రాన్ని జతచేసి బీమాకి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు గంగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి


మాట్లాడుతున్న ఎస్సై శ్రీనివాస్


ఇచ్ఛాపురం రూరల్: చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు ప్రావీణ్యత సంపాదించినప్పుడు జీవితంలో ఉన్నతంగా రాణించగలరని ఇచ్ఛాపురం రూరల్ ఎస్సై ఇ.శ్రీనివాస్ అన్నారు. నారీశక్తి కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొళిగాం ఉన్నత పాఠశాలలో బాలికలతో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రాథమిక దశలో విద్యార్థులు క్రమశిక్షణతో కలిగి ఉండాలని, సెల్‌ఫోన్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా చిరు ప్రాయంలోనే బాల్య వివాహాలు జరిపిస్తున్నారని వాటిని తిప్పికొట్టాలని అన్నారు. హెచ్ఎం ప్రమీలా కుమారి, నరేంద్రనాథ్ పట్నాయక్, బి.ధర్మరాజు, శ్రీనివాస్, పాపారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పారదర్శకంగా రెవెన్యూ సేవలు


సర్వేయర్లకు సూచనలిస్తున్న తహసీల్దార్ రమేష్‌కుమార్

కంచిలి: రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందజేయాలని తహసీల్దార్ ఎన్.రమేష్ కుమార్ అన్నారు. మండలానికి బదిలీపై వచ్చిన గ్రామస్థాయి సర్వేయర్లతో తన కార్యాలయంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. వారికి కేటాయించిన స్థానాల్లో విధుల కోసం అవగాహన కల్పించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ డి.సంతోష్, మండల సర్వేయర్ పాల్గొన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తికి గాయాలు


గాయపడిన కురవయ్య

కాశీబుగ్గ: కాశీబుగ్గ బస్‌స్టేషన్ వద్ద బస్సు ఢీకొని వ్యక్తి గాయపడ్డాడు. నందిగాం మండలం సుబ్బంపేటకు చెందిన పల్లా కురవయ్య మంగళవారం బస్ కోసం ఎదురు చూస్తుండగా ఓ బస్సు ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలయ్యాడు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా సిబ్బంది సత్యం, రజేష్ ప్రథమ చికిత్స అందించి పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించారు.

అసభ్యకర పోస్టులపై డీఎస్పీకి ఫిర్యాదు


డీఎస్పీ వెంకటఅప్పారావుకు ఫిర్యాదును అందజేస్తున్న ఎమ్మెల్యే శిరీష

కాశీబుగ్గ: తమ కుటుంబంపై అసత్యం ప్రసారం చేస్తూ కొంతమంది పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులతో మంగళవారం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. మీడియా అంటే తనకు గౌరవముందని..అయితే కొంతమంది వ్యక్తులు తమ ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్రలు పన్నుతూ సామాజిక మాధ్యమాల్లో పోస్టింగులు పెడుతున్నారని అన్నారు. వారిపై తాను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. డీఎస్పీకి ఫిర్యాదును అందజేశారు. లారీ యూనియన్ పోలీసుల అనుమతితో వాహనాలపై స్టిక్కర్లు అంటించుకుంటే తమకేమిటి సంబంధమన్నారు. అనంతరం డీఎస్పీ వి.వెంకటఅప్పారావు ట్రాఫిక్ సమస్యపై సూచనలు సలహాలు తీసుకున్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ



సంతబొమ్మాళి మండలం వల్లేవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వపు విద్యార్థి, మన బడి అసోసియేషన్ సభ్యులు వారణాసి సాయికిషోర్ ఐదు సీలింగ్ ఫ్యాన్‌లను వితరణగా మంగళవారం అందించారు. పాఠశాలలో ఫ్యాన్లు లేక ఉక్కపోతతో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని వీటిని సమకూర్చినట్టు దాత చెప్పారు. మనబడి అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిల అప్పన్న, ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

–సంతబొమ్మాళి

రూ.50 వేల ఆర్థిక సాయం



నరసన్నపేట మండలం దేవాది గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులు బండి మోహిని, యోగితలకు టెక్కలికి చెందిన అభయం యువజన సేవా సంఘం సభ్యులు అండగా నిలిచారు. చిన్నారుల తల్లి అనారోగ్యంతో మృతి చెందగా, తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఇరువురు చిన్నారులు అనాథలయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సంఘ సభ్యులు దాతల నుంచి విరాళాలు రూ. 50 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని పిల్లల సంరక్షకులకు మంగళవారం అందజేసి చిన్నారుల పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాస్, సభ్యులు ఎన్.సింహాచలం, డి.పూర్ణాచారి, పి.రమేష్, యు.గోవిందరావు పాల్గొన్నారు.

–టెక్కలి

గ్రామదేవతకు ఆషాఢం సారె



ఆషాఢమాసం సందర్భంగా టెక్కలి పట్టణంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గ్రామ దేవత కిల్లి పోలమ్మ తల్లికి మంగళవారం సారె సమర్పణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కొత్రవీధి నుంచి మేళ తాళాలతో చిన్నారుల కోలాటం నృత్యాలతో కిల్లి పోలమ్మతల్లి ఆలయం వరకు సారెను ఊరేగించారు. అనంతరం అమ్మవారికి సారెను సమర్పించారు. కార్యక్రమంలో బి.అయ్యబాబు, జి.చంద్రశేఖర్, చంద్రశేఖర్ పట్నాయక్, జె.మాధవి, స్వప్న, సూర్యావతి, ఎ.ప్రకాశ్, డి.ఎ.స్టాలిన్, ఎం.తాతయ్య, నాగభూషణం, వెంకటేష్ పాల్గొన్నారు.

–టెక్కలి